ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శుక్రవారం | 22 ఆగస్టు , 2025 | పేజీలు : 06

## రాష్ట్ర మహాసభల్లో నియోజకవర్గ ప్రతినిధి బృందం...

ప్రజాపక్షం/దేవరకొండ : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు మేడ్చల్ జిల్లా గాజుల రామారాంలో ఆగస్టు 20 నుండి 22 వరకు జరుగుతున్నాయి. ఈ మాహాసభల్లో సిపిఐ దేవరకొండ నియోజకవర్గ నాయకులు రాష్ట్ర మహాసభల ప్రతినిధి బృందంగా పాల్గొన్నారు. వారిలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, మాజీ ఎంఎల్‌సి ఉజ్జిని యాదగిరిరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, జిల్లా సమితి సభ్యులు వెంకటరమణ, మైనోద్దీన్, కనకాచారి, సుదర్శన్‌రెడ్డి, వెంకటయ్య, రామస్వామి, వెంకటయ్య, శైలేష్, రంగారెడ్డి, ఆంజనేయులు, ప్రతినిధులుగా పాల్గొన్నారు.




# ప్రశాంత వాతావరణంలో పండుగలు

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



ప్రజాపక్షం/యాదాద్రి : ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు, మిలాద్‌ఉన్‌నబీ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన శాంతి సమావేశ కమిటీలో డిసిపి ఆకాంక్ష యాదవ్, ఏసిపి రాహుల్ రెడ్డి, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావు, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో వినాయక చతుర్థి, మిలాద్‌ఉన్‌నబీ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మిలాద్ ఉన్‌నబీ, గణేష్ ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన చర్యలు, అందుబాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, మండపాల నిర్వాహకులు అభిప్రాయాలను వెల్లడించారు. శాంతియుత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు జరిగేలా తోడ్పాటును అందిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరు కూడా విద్యుదాఘాతం బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. డిసిపి ఆకాంక్ష యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వినాయక మంటపాలు ప్రతిష్టించాలని సూచించారు. ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. భారీ శబ్దాల వల్ల, హాస్పటల్లో ఉన్న పేషెంట్లు, చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉన్నందున మంటపాల వద్ద డీజే సౌండ్లను నిషేదించడం జరిగిందని డిసిపి తెలిపారు. నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాప్‌లను తయారు చేయాలన్నారు. మండపాల వద్ద భక్తి పాటలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా నిర్వాహకులు కృషి చేయాలన్నారు. నిమజ్జనం చేసే విగ్రహాల ఊరేగింపు సమయంలో శోభాయాత్రలో పాల్గొనే వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండాచూసుకోవాలన్నారు. ఏసీపీ రాహుల్ రెడ్డి మాట్లాడుతూ ఏమైనా సమస్యలు వస్తే మా దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించడానికి పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో గణేష్ నిమజ్జనం ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో మీటింగ్‌లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్కీమాటిక్ అమలులో ఉత్తమ పనితీరుకు కేంద్ర ప్రభుత్వ అవార్డు

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : తెలంగాణ రాష్ట్రంలో స్కీమ్యాటిక్ ఇంప్లిమెంటేషన్‌లో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ చేనేత కార్మికులకు మెరుగైన సేవలు చేస్తున్నందుకుగాను కేంద్ర ప్రభుత్వం అవార్డుకు రాష్ట్ర హ్యాండ్లూమ్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ఫీవర్ సర్వీస్ సెంటర్‌ను ఎంపిక చేసిందని ఉత్తమ అధికారిగా తనకు అవార్డును ప్రదానం చేసినట్లుగా హ్యాండ్లూమ్ వీవర్స్ సర్వీస్ సెంటర్ అధికారి అరుణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం పోచంపల్లి ప్రొడక్షన్ హ్యాండ్లూమ్స్ అండ్ హ్యాండీక్రాఫ్ట్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ప్రారంభోత్సవంలో చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో కలిసి పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోచంపల్లి తెలంగాణ రాష్ట్రంలో 42 ప్రొడ్యూసర్ కంపెనీలు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని దానిలో భాగంగా మొట్టమొదటిసారిగా తడక రమేష్ చైర్మన్ సారథ్యంలో పోచంపల్లి ప్రొడక్షన్ షోరూం పైలెట్ ప్రాజెక్టు కింద స్థాపించినట్లు తెలిపారు. దీనికోసం కేంద్ర ప్రభుత్వం యొక్క రుణ సహకారం అందించిందని వెల్లడించారు. ఈ షోరూం విజయవంతం అయితే మిగిలిన వాటిని కూడా స్థాపిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ ద్వారా ఎలక్ట్రానిక్ జకాట్ మగ్గాలు ఆశ యంత్రాలు హ్యాండ్లూమ్ ఎక్విప్మెంట్స్ సంక్షేమ పథకాల ద్వారా అందించడం జరుగుతుందని వివరించారు. పోచంపల్లి నుండి ఇప్పటికే తడక రమేష్ కర్నాటి బాలసుబ్రమణ్యంతో పాటుగా ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి 12 మంది చేనేత కార్మికులను కేంద్ర ప్రభుత్వం నుండి ఫారిన్ ట్రేడింగ్ కోసం పంపి ఎగ్జిబిషన్లో పాల్గొనేటట్లు చేసినట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అవార్డు పొందిన చేనేత కార్మికులు 60 సంవత్సరాలు దాటి ఆర్థికంగా వెనుకబడి ఉన్నవారికీ కొండ లక్ష్మణ్ బాపూజీ అవార్డు పొందిన కళాకారులకు రూ.8 వేల పెన్షన్ అందజేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుత సంవత్సరానికి గాను 62 మందినీ పెన్షన్ పొందేందుకు ఎంపిక చేసినట్లు చెప్పారు.



## సిపిఐ రాష్ట్ర మహాసభల్లో డిండి ప్రతినిధి బృందం




ప్రజాపక్షం/డిండి; భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు మేడ్చల్ జిల్లా గాజుల రామారాంలో ఆగస్టు 20 నుండి 22 వరకు జరుగుతున్నాయి. ఈ మహాసభల్లో సిపిఐ డిండి మండల పార్టీ నుండి రాష్ట్ర మహాసభల ప్రతినిధి బృందంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, జిల్లా సమితి సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దీన్, సిపిఐ మండల కార్యదర్శి శ్రీరా కనకాచారి, జిల్లా సమితి సభ్యులు శైలేష్‌లు ప్రతినిధులుగా పాల్గొన్నారు.

## నాణ్యమైన వస్త్రాలు విక్రయించి ప్రజల మన్ననలు పొందాలి



ప్రజాపక్షం/సూర్యాపేట: నాణ్యమైన వస్త్రాలు విక్రయించి వినియోగదారుల మన్ననలు పొందుతూ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజిరోడ్డులో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గందూరి కృపాకర్ నూతనంగా ఏర్పాటు చేసిన గందూరి షాపింగ్‌మాల్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మహిళలు, పురుషులు మెచ్చేలా సరికొత్త మోడల్స్‌ను పరిచయం చేస్తూ 30 సంవత్సరాల విశేష అనుభవంతో గందూరి షాపింగ్‌మాల్‌ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. అందరికి అందుబాటు ధరల్లో నాణ్యమైన వస్త్రాలను విక్రయిస్తూ వినియోగదారుల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. గందూరి షాపింగ్ మాల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గందూరి కృపాకర్ మాజీ కౌన్సిలర్ గందూరి పావనిలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు, సవరాల సత్యనారాయణ, గందూరి శంకర్ పాల్గొన్నారు.



## శ్రీ ఉమామహేశ్వరస్వామి మహాన్యసపూర్వక రుద్రాభిషేకం

**ప్రజాపక్షం/చివ్వెంల:** ఉండ్రుగొండ శ్రీలక్ష్మి నర్సింహ స్వామి ఆలయ ప్రాంగణంలో కోలువైనశ్రావణమాస శివరాత్రి సందర్భంగా శ్రీ ఉమామహేశ్వర స్వామికి మహాన్యసపూర్వక రుద్రాభిషేకం, బ్రహ్మశ్రీ మంత్ర మూర్తి మనోహరిశర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. సూర్యాపేట నుండే కాకుండా మిర్యాలగూడ నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామి వారికి అభిషేకంం చేశారు. అనంతరం శ్రీలక్ష్మి నర్సింహస్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటి అధ్యక్షులు కృష్ణకుమార్ సతీ సమేతంగా వచ్చి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి సభ్యులు కృష్ణమోహన్, శ్రీనివాస్, కృష్ణ, సంతోష్, భక్తులు పాల్గొన్నారు.

## దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు



**ప్రజాపక్షం/చివ్వెంల:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లను దశల వారీగా నియోజకవర్గంలో అర్హులందరికి అందజేస్తామని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. గురువారం మండల పరిధిలోని బండమీద చందుపట్ల గ్రామంలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులు గాయం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధారావత్ వీరన్ననాయక్, వేములపల్లి వాసుదేవ రావు, చింతమళ్ల రమేష్, ఎండి అంజద్‌అలీ, ఎలిమినేటి అభినయ్, తంగెళ్ల కరుణాకర్‌రెడ్డి, వెన్న మధుకర్ రెడ్డి, పందిరి మల్లేష్‌గౌడ్, సోమిరెడ్డి పాల్గొన్నారు.

## జర్నలిస్టు సత్యనారాయణ మాతృమూర్తి మృతి బాధాకరం

**ప్రజాపక్షం/కోదాడ:** అనంతగిరి మండల జర్నలిస్టు బుర్ర సత్యనారాయణ మాతృమూర్తి అనసూయమ్మ గుండెపోటుతో బుధవారం రాత్రి మృతి చెందడం బాధకరమని సూర్యాపేట మాజీ జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించి అధైర్యపడవద్దని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట జర్నలిస్టులు కొలిచలం నరేష్, బాలెబోయిన గోపి, గుడిమెట్ల రామకృష్ణ, బానోతు రవిచంద్ర ఉన్నారు.





## బిసిల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో హైద్రాబాద్ ఇందిరాపార్క్‌లో నిర్వహించనున్న బీసీల సత్యాగ్రహ దీక్షకు బీసీలందరు హాజరై విజయవంతం చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలను రాజకీయ పార్టీలు కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తూ మోసం చేస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం అన్ని రాజకీయ పార్టీల బీసీలపై ప్రేమ కురిపిస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42శాతం రిజర్వేషన్ల చట్టం అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని లేకపోతే ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో ఎర్రబెల్లి గంగాధర్, బోయిన ఉపేందర్, శ్రీకాంత్, నరేష్, సతీష్, విఘ్నేష్ పాల్గొన్నారు.

## నివ్య ఆసుపత్రిని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** నిత్యం వైద్యులు అందుబాటులో ఉంటూ అత్యాధునిక పరికరాలతో మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం నూతన ఆసుపత్రి ఏర్పాటు చేయడం అభినందనీయమని మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో స్వంత భవనం నూతనంగా ఏర్పాటు చేసిన నివ్య ఆసుపత్రిని గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి, వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నివ్య ఆసుపత్రి డైరెక్టర్ గుండాల మల్లేష్ మాట్లాడుతూ కార్పొరేట్ వైద్య సేవలను సామాన్య ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. అత్యుత్తమ వైద్యులు జనరల్ ఫిజిషియన్, గైనకాలజిస్ట్, షుగర్ వైద్య నిపుణులతో వైద్య సేవలు అందిస్తూ అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల విప్లవ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహమ్మద్ గౌస్ ఖాన్, పబ్బు శ్రీకాంత్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ పాక చిరంజీవి, చౌటుప్పల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, మాజీ ఎంపిటిసి మందుల శ్రీశైలం, మాజీ సర్పంచ్ సైదులు, మాజీ ఉప సర్పంచ్ యాదగిరి, ఢిల్లీ శేఖర్ రెడ్డి, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాధగోని శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీ, గోపగోని మహేష్ యాదవ్, తూర్పునూరి రవి గౌడ్ పాల్గొన్నారు.


ఘనంగా కనకమోని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

నివ్య ఆసుపత్రి ప్రారంభం అనంతరం చౌటుప్పల్ ఎలక్ట్రానిక్ రిపోర్టర్ కనకమోని శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల విప్లవ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.

## గౌరికుంట తండాలో తీజ్ వేడుకలు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధిలోని గౌరికుంట తండాలో తీజ్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. గిరిజన యువతి,యువకులు సాంప్రదాయ దుస్తువులు ధరించి తొమ్మిది రోజులు పూజించిన మొలకల బుట్టలను నెత్తిన పెట్టుకొని సాంప్రదాయ నృత్యాలు చేసి అనంతరం చెరువులో నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వడ్త్య రమేష్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి రాణిరాజునాయక్, మాజీ సర్పంచ్ రమావత్ రాజేశ్వరిదీప్‌లాల్, మాజీ ఉప సర్పంచ్ రమావత్ కృష్ణ, రమేష్‌నాయక్, అభిషేక్ నాయక్, యాదగిరినాయక్, రమావత్ శివ, రమేష్, బోడ అశోక్, స్వామి, రతన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లతో వెలుగులు

**ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్:** పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లతో సొంతింటి కల నెరవేరుతుందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్‌గుప్తా తెలిపారు. గురువారం సూర్యాపేట మండలం గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులు 81 మందికి పట్టాలు అందజేయగా, 30 మంది ఇళ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 20 నెలల్లో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి సహకారంతో 81 మంది పేదలకు ఇళ్ల పట్టాలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చింత అలివేలు, కేశాలు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి నర్సయ్య, దాసరి శ్రీనివాస్, పోకల వరుణ్, దుర్గ, విజయ్, కాంపాటి రమేష్, వీరమల్ల అంజయ్య, జాల మాణిక్యం, బొడ్డు సైదులు, సూరారపు రమేష్, నాగయ్య పాల్గొన్నారు.

## నానో యూరియాపై అవగాహన



**ప్రజాపక్షం/మునగాల:** రైతులు నానో యూరియాను ఉపయోగించుకోవాలని తహసిల్దార్ జి.చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్‌లోని ఎరువుల స్టాక్ రిజిస్టర్‌లను, బిల్ బుక్ లను, ప్రస్తుతం ఉన్న యూరియా, ఇతర ఎరువుల నిల్వలను తహసిల్దార్ చంద్రశేఖర్, మండల వ్యవసాయ అధికారి బుంగరాజు, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ లు పరిశీలించారు. రైతులకు ఎమ్మార్పీ ధరలకే యూరియా విక్రయించాలని కోరారు. నానో యూరియా వాడకం ఉపయోగాలపై రైతులకు అవగాహన కల్పించారు. మునగాల మండలంలో 1120 బాటిళ్ల నానో యూరియా అందుబాటులో ఉందని, ప్రస్తుతం కొక్కిరేణి, మునగాల, తాడ్వాయి సహకార సంఘాల్లో ఉందని, రైతులు నానో యూరియాను కొనుగోలు చేసి పిచికారి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మన గ్రోమోర్ సెంటర్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే ప్రశాంతత

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ అధ్యక్షుడు కోల సైదులు అన్నారు. శ్రావణమాస ఆఖరి గురువారం సందర్భంగా పట్టణంలోని శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకోని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలని కోరారు. ఆలయ పునర్ నిర్మాణానికి రూ.14లక్షలు అవసరం కాగా ఆలయ నిర్మాణం, ప్రతిష్టాపనకు రూ.30లక్షల వరకు ఖర్చు అవుతుందని దాతలు సహకరించి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో మెరుగు రోశయ్య, బంటు సైదులు, బంటు శ్రీను, కోల శ్రీను, లింగంపల్లి శ్రీనివాస్, కొంక వెంకన్న, మట్టయ్య, వెంకన్న, రమేష్, రాంబాబు, శేఖర్, ఈదయ్య, పద్మ, విజయ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ రూరల్ సిఐగా ప్రతాప్ లింగం బాధ్యతలు



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ రూరల్ సిఐగా ప్రతాప్‌లింగం గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేసిన సిఐ రజితారెడ్డి ఐజి కార్యాలయానికి ఎటాచ్ చేశారు. హైద్రాబాద్‌లో పనిచేస్తున్న ప్రతాప్ లింగం నియామకమయ్యారు. ఈ సందర్భంగా నూతన సిఐ ప్రతాప్‌లింగం మాట్లాడుతూ కోదాడ సర్కిల్‌లో అందరి సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. సిఐ కా ర్యాలయ సిబ్బంది స్వాగతం పలుకుతూ అభినందించారు.

# నాగరాజుకు పరామర్శ



**ప్రజాపక్షం/ఆత్మకూరు(యం):** మండలంలోని కూరేళ్ల గ్రామానికి చెందిన బోయిని నాగరాజుకు రెండు రోజుల క్రితం ఆక్సిడెంట్ జరుగగా చికిత్స పొందుతున్న వారిని కూరేళ్ల తాజా మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి కేహెచ్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ.10,000, మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ రూ.5000 ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్, సెక్రటరీ గడ్డం అశోక్, బిఆర్‌ఎస్ నాయకులు భాషబోయిన నరేష్ యాదవ్, బూర్గు భాషయ్య, బీజేపీ నాయకులు బూర్గు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండెం లక్ష్మీనారాయణ మృతి



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మండలంలోని కొరటికల్ గ్రామ మాజీ స ర్పంచ్ పెండెం లక్ష్మీనారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతి పట్ల సిపిఐ పార్టీ మండల కౌన్సిల్, పలువురు నాయకులు సంతాప వ్యక్తం చేశారు.

# బిటి రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండలంలోని పల్లేర్ల గ్రామం నుండి ఆత్మకూర్ వరకు బీటీ రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోడ్డు మరమతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28,29,30 తేదీలలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గం సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి వేముల బిక్షం, గ్రామ కార్యదర్శి గునబాయిన స్వామి, సీనియర్ నాయకులు వి.గోపాల్ రెడ్డి, నాయిని రాం రెడ్డి, సంగపక స్వామి, ఎండీ హమీద్, లోడి గోపాల్, నాయిని కృష్ణ రెడ్డి, నాయిని యాదిరెడ్డి, కొమ్ము ఎల్లయ్య, స్వామి పాల్గొన్నారు.

# రోగి ప్రాణాలను కాపాడిన మలక్‌పేట యశోద ఆసుపత్రి వైద్య బృందం




**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** అత్యాధునిక గ్యాస్ట్రో ఎంటిరాలజీ సర్జరీ ద్వారా డ్యూడెనల్ పర్ఫొరేషన్ రోగి ప్రాణాలను మలక్పేట్ యశోద ఆసుపత్రి వైద్య బృందం కాపాడడం జరిగిందని యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సర్జికల్ గ్యాస్ట్రి ఎంటి రాలాజీ డాక్టర్ వెంకటేష్ శ్రీపతి తెలిపారు. గురువారం నల్లగొండ పట్టణంలోని మనోరమ హోటల్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డ్యూడెనల్ పర్ఫొరేషన్ అనేది డ్యూడెనమ్ గోడలో కడుపు తరువాత ఉండే చిన్న ప్రేగు మొదటి భాగంలో రంధ్రం ఏర్పడినప్పుడు సంభవిస్తుందని తెలిపారు. దీని వల్ల ప్రేగులోని పదార్థం కడుపు లోపలి భాగంలోకి లీకై తీవ్రమైన ఇన్ఫెక్షన్ పెరిటోనిటిస్ వస్తుందని చాలా సందర్భాల్లో డ్యూడెనల్ పర్ఫొరేషన్ ఆకస్మికంగా తీవ్రమైన కడుపు నొప్పితో వస్తుందని ఎక్స్‌రే లేదా సీటీ స్కాన్‌లో కడుపులో గ్యాస్ కనిపించడం ద్వారా సులభంగా గుర్తించబడుతుందన్నారు.అయితే, అరుదైన సందర్భాల్లో ఈ పర్ఫొరేషన్ కాలేయం లేదా ఓమెంటం వంటి చుట్టూ ఉన్న నిర్మాణాల కింద దాగి ఉండవచ్చని దీని వల్ల గుర్తించడం కష్టమవుతుందని చికిత్స ఆలస్యమవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె.శ్రీనివాస రెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర, వాసుకిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ల పెంపునకు 25న సత్యగ్రహా దీక్ష



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని ఇందిర పార్కు వద్ద సత్యాగ్రహ దీక్ష చేపట్టనున్నట్లు జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పొనుగోటి రంగా అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశ పరిచి బిసి రిజర్వేషన్ల అమలుకు ప్రత్యామ్నాయ నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఉన అధికారాన్ని ఉపయోగించి, రాజ్యాంగంలోని 246 డి 6 టి6 ప్రకారం స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్ల పెంపునకు జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు సిద్ధాంతపరమైన విభేదాలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఇది సరికాదన్నారు. దీనిపై న్యాయం పోరాటం చేయాల్సిందేనని అన్నారు. 42 శాతం బిసి రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేని పక్షంలో యుద్ధం తప్పదని హెచ్చరించారు. 25న జరిగే సత్యాగ్రహ దీక్షకు బిసిలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలోజు మహేష్‌చారి, గడ్డం లక్ష్మినారాయణ, వీరయ్య, మహేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# శాంతియుతంగా గణేష్ నవరాత్రులు నిర్వహించుకోవాలి

**ప్రజాపక్షం/మునగాల:** గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని మునగాల సబ్‌ఇన్స్‌పెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదేనని, ప్రతి మండపం వద్ద తప్పని సరిగా సిసి కెమోరాలు ఏర్పాటు చేయాలని, నిర్దేశించిన సమయానికే నిమజ్జనం పూర్తి చేయాలని, మండపాలు ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు ఉపయోగించాలని, ఆ తర్వాత ఉపయోగించవద్దని, డిజేలు ఏర్పాటు చేయరాదని, మండపం వద్ద 24 గంటలు ఒక వాలంటీర్ ఉంటే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలని, గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో ఉంచుకుని మండపాలలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మండపాల వద్ద అసభ్యకరమైన నృత్యాలు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయవద్దని అన్నారు. ఏదైనా అనుమానస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు, వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే 100 డయల్ చేయాలని, లేదా పోలీసులకు సమాచారం అందిచాలని కోరారు.

# నియోజకవర్గ సాధనకు ఉద్యమించాలి



**ప్రజాపక్షం/ రామన్నపేట:** రామన్నపేట నియోజకవర్గ సాధనకు ప్రతి ఒక్కరు ఉద్యమించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామన్నపేట నియోజకవర్గానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు అన్ని పక్షాలు కలిసి వచ్చి ఉద్యమించాలన్నారు. 1952లో నియోజకవర్గంగా ఏర్పడిన రామన్నపేట ఆతదనంతరం నియోజకవర్గాన్ని కోల్పోయిందన్నారు. నియోజకవర్గాల పునర్విభజన కార్యక్రమం దేశ వ్యాప్తంగా జరిగే అవకాశం ఉన్నందున రామన్నపేట నియోజకవర్గ సాధనకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. రామన్నపేట రైల్వేస్టేషన్‌లో గతంలో నిలిపిన రైళ్లను యదావిధిగా నిలుపుదల చేసేందుకు ఈ ప్రాంత వాసులతో కలిసి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అట్టి రైళ్లను నిలిపే విధంగా కృషి చేశానన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కన్నెకంటి వెంకటేశ్వర్లు, కొమ్ము యాదయ్య, సిందం లింగయ్య, కట్కూరి భిక్షపతి, కూనూరు సుధాకర్, నకిరేకంటి సుదర్శన్, గుండాల అంజయ్య, ఏలూరి రవి, యాదాసు లక్ష్మ ణ్, శశి, కృష్ణాచారి, ఉట్కూరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# బుడిగ పద్మావతికి నివాళులు

**ప్రజాపక్షం/కోదాడరూరల్:** ఏసిపి బుడిగ అంజయ్య సతీమణి పద్మావతి అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధితమే. ఆమె 21నెల మాసానికి ముఖ్యఅతిధిగా ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు భాషబోయిన భాస్కర్‌రావు ఆమె చిత్రపటానికి, శ్మాశనంలోని గోరికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ బుడిగ పద్మావతి ముదిరాజుల కులస్తుల రాష్ట్ర నాయకుడిగా భర్త అంజయ్య తోడుగా ఉంటూ ముదిరాజులు ఎవరు వచ్చిన వారికి భోజనాలు పెట్టి మంచిగా పలకరించే వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు ముసి శ్రీనివాసరావు, సారగండ్ల సత్తయ్య, బొల్లి రామయ్య, చాప శ్రీనివాసరావు, నాయిన మల్లయ్య, ఎసిపి అంజయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** మండలంలో గత 15 రోజులుగా కురిసిన వర్షాలకు వాగులు, వంకలు ఉప్పొంగి చెరువులు అలుగులు పోయడంతో వరి పంటలు మునిగి నీరు నిల్వ ఉండటంతో వరిపొలం దెబ్బతిన్నదని, దెబ్బతిన్న వరి పొలాలకు నష్టం పరిహారం చెల్లించాలని బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పలు గ్రామాల్లో రహదారులు వర్షాలకు దెబ్బతిని రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యంపై పట్టించుకునే నాథుడు లేక గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే వెంటనే అన్ని శాఖల అధికారులతో సమీక్షించి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు గోపగాని రమేష్, అఖిల్, వెంకన్న పాల్గొన్నారు.

# కలెక్టర్ దత్తత తీసుకున్న విద్యార్థికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** జిల్లా కలెక్టర్ హనుమంత రావు దత్తత తీసుకున్న విద్యార్థి భరత్ చంద్ర భవిష్యత్తు కోసం తను ఇచ్చిన మాట ప్రకారం ప్రతినెల రూ.5000లతో పాటు మూడు నెలల నిత్యవసర వస్తువులను భరత్ చంద్ర కుటుంబానికి అందజేశారు. భరత్ చంద్ర కుటుంబాన్ని యోగక్షేమాలు అడిగి తెలుసుకుని స్థానిక వైద్యాధికారికి భరత్ చంద్ర కుటుంబానికి వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఉన్నత విద్య వరకు కావలసిన ఖర్చులను భరించేందుకు భరత్ చంద్ర లక్ష్యం చేరుకునే వరకు కలెక్టర్ హామీ ఇచ్చారు. భరత్ చంద్ర కుటుంబానికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం స్థల పరిశీలన చేసి వెంటనే ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. శేరి గూడెం గ్రామస్తులు బస్సు సౌకర్యం కావాలని కోరడంతో కలెక్టర్ వెంటనే డిపో మేనేజర్‌కి ఫోన్ చేసి బస్సును ఏర్పాటు చేయాలని మాట్లాడారు. స్థానిక ప్రజలు కలెక్టర్ నిర్ణయాన్ని అభినందిస్తూ ప్రభుత్వ అధికారి ఒక విద్యార్థి జీవితానికి వెలుగునిచ్చేలా ముందుకొచ్చి నిజమైన ఆదర్శం చూపించారని ప్రశంసించారు. ఆర్డిఓ శేఖర్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ప్రమోద్ కుమార్, ఎంపీఓ నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి బి.సుభాష్‌లు ఉన్నారు.





## వధూవరులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధిలోని కొత్తబావి గ్రామానికి చెందిన వెంకటయ్య బుచ్చమ్మల కుమారుడు అంజి కళావతిల వివాహ వేడుకకు గురువారం మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి రమావత్ రాణిరాజునాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంగ్యానాయక్, కొత్తబావి కాంగ్రెస్ నాయకులు పిల్లి కృష్ణ యాదవ్, శేఖర్‌యాదవ్, సేవానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** యాదాద్రి భువనగిరి నాగిరెడ్డిపల్లి గ్రామంలోని న్యూ బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడి, గోపికల వేషధారణలో చిన్నారులు చూడముచ్చటగా కనువిందు చేశారు. అనంతరం నిర్వహించిన ఉట్లోత్సవంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేశం, వైస్ ప్రిన్సిపల్ సంధ్యారాణి, టీచర్లు రాధిక, దీప, శ్రీలత, నిర్మల, మౌనిక, సంధ్య, హేమలత, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత



**ప్రజాపక్షం/నూతన్‌కల్:** మండల పరిధిలోని దిర్శనచర్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మేడి వెంకయ్య, మేడి విజయ్‌ల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామస్తులు వారి ఇరువురి కుటుంబాలను 22 వేల రూపాయలు, క్వింట బియ్యం ఆర్థికసాయం గురువారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లెడ జలందర్‌రెడ్డి, తప్పెట్ల ఉపేందర్, బాధావత్ భద్రి, బానోతు సోమ్లా, పిల్లలమర్రి అశోక్, గంటా రామకృష్ణ, నరేష్, రవిశంకర్, నాగరాజు, వెంకన్న పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**ప్రజాపక్షం/దేవరకొండ;** మండల పరిధిలోని మర్రిచెట్టు తండాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను ఎంపిడివో డానియల్ గురువారం పరిశీలించారు. నేనావత్ బుజ్జికి మంజూరై ఇందిరమ్మ ఇంటి స్లాబ్ పనులను ప్రారంభించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొర్ర రాంసింగ్, మైనంపల్లి పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్, సాగర్, మోతిలాల్, జబ్బార్, రాజా తదితరులు పాల్గొన్నారు.



## బోనమెత్తిన చింతలపాలెం



**ప్రజాపక్షం/చింతలపాలెం:** హిందువుల కులదైవమైన ముత్యాలమ్మ తల్లి పండుగను గురువారం చింతలపాలెం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం మహిళలు ఇంటి గుమ్మం వద్ద దొడ్డి ముత్యాలమ్మను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం మహిళలు ఇంటి నుండి బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి కులదైవమైన ముత్యాలమ్మ తల్లి దేవాలయం వద్దకు చేరుకుని అమ్మవారికి మొక్కలు సమర్పించి, అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ అమ్మవారి దీవెనలతో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో చల్లాగా ఉండేలా దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా నాయకులు ఉస్తేల నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, దొండపాడు వెంకటరెడ్డి, శివాలయం చైర్మన్ అంబటి రామకృష్ణారెడ్డి, శివగంగా లిఫ్ట్ చైర్మన్ గుడిసె వెంకటరెడ్డి, సీతారెడ్డి, గంధం చంద్రయ్య, నందిరెడ్డి యోగనందరెడ్డి, సిపిఐ నాయకులు వీరబాబు, రవి, గోనే అంకయ్య, జియాలుద్దీన్, అంకరాజు, భూక్య రామారావు, అబ్దుల్ బాషా పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ అనుమతి తప్పనిసరి : ఎస్ఐ జగన్

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** వినాయక చవితి పండుగ సమీపిస్తున్న తరుణంలో మండల పరిధిలోని గ్రామాలలో గణేష్ మండపాల ఏర్పాట్లకు ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ దృశ్య మండపాలు ఏర్పాటు చేయాలనుకునే నిర్వాహకులు ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఆన్‌లైన్ అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎస్సై జగన్ సూచించారు. ప్రజల రాకపోకలకు ఆటంకం కలగకుండా ట్రాఫిక్‌కు ఇబ్బందులు రాకుండా చూసే విధంగా మండపాలు ఏర్పాటు జరగాలని కోరారు. అలాగే శబ్ద పరిమిత నిబంధనలు రాచకొండ కమిషనరేట్ ఆన్లైన్ ద్వారా అనుమతులు పొందాలని, పర్యావరణ పరిరక్షణ చర్యలు విగ్రహాల నిమజ్జనం సమయంలో పోలీసులు ఇచ్చే మార్గదర్శకాలను పాటించాలని తెలిపారు. అనుమతులు లేకుండా మండపాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ తెలియజేశారు.

## సంపూర్ణ అక్షరాస్యతకు 'ఉల్లాస్' కార్యక్రమం




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి ప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఎంఈవో బాలు అన్నారు. గురువారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. వివిధ కారణాల వల్ల 15 సంవత్సరాలు, ఆ పైబడిన చదువుకోని వయోజనులందరు ఈ కార్యక్రమం ద్వారా అక్షరాస్యతతోపాటు కీలకమైన జీవన నైపుణ్యాలు నేర్చుకుంటారని అన్నారు. కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాలు, ఉపాధ్యాయులు భాగస్వాములవుతారని అన్నారు. పాఠశాలను యూనిట్‌గా తీసుకోని హైబ్రిడ్ పద్ధతిలో ఉల్లాస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలకు అనుగుణంగా ఉల్లాస్ బోధన అభ్యసన సామాగ్రిని రూపొందించడం జరిగిందని, చదువు నేర్చుకున్న వారికి సర్టిఫికెట్ ఇస్తామన్నారు. కార్యక్రమంలో డీఆర్పీ బాలు, ఆర్పీలు రఘు, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, శ్రీశైలం, ఉపాధ్యాయులు, వీవోఏలు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జాతీయస్థాయిలో రాణించాలి



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జాతీయ స్థాయిలో రాణించాలని ఎం జి యు ఖ్యాతినీ చాటాలని రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి సూచించారు.నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో వెస్ట్ జోన్ ప్రి రిపబ్లిక్ పరేడ్ 2025 కోసం ఎంజీయూ పరిధిలోని ఉమ్మడి జిల్లాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపికను గురువారం రోజు యూనివర్సిటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఎస్ఎస్ రీజినల్ యూత్ ఆఫీసర్ సైదా నాయక్ పాల్గొని వాలంటీర్లకు రన్నింగ్ పరేడ్ పోటీలు నిర్వహించారు.ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపికైన వాలంటీర్ల జాబితాను త్వరలో ప్రకటిస్తామన్నారు.ఎంపికైన వాలంటీర్లు గుజరాత్‌లో జరిగే పిఆర్‌డి కి పంపిస్తామని వాలంటీర్లు కళాశాల బోనఫైడ్ సర్టిఫికెట్ ఐడి కార్డు స్పెషల్ క్యాంపు సర్టిఫికెట్ వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఎంజియూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పసుపుల మద్దిలేటి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్టేట్ ఎన్ఎస్ఎస్ అధికారి నరసింహ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు వీరస్వామి, సుధాకర్, ఆనంద్, శ్రీనివాస్, కాంతయ్య, దయానంద్ శ్యామల, మేనేశ్వరి, పావని, శృతి మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ఐక్యుఏసి డైరెక్టర్ డాక్టర్ మిర్యాల రమేష్, డాక్టర్ శ్వేత,డాక్టర్ శ్రీలక్ష్మి, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్లు,డాక్టర్ మచ్చేందర్ పాల్గొన్నారు.



## ఎస్ఆర్ మొబైల్ ప్రారంభం

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** యువత స్వయం ఉపాధితో ఎదిగి ఆదర్శంగా నిలవాలని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో షేక్ రఫీ నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఆర్ మొబైల్‌ను గురువారం మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి మాట్లాడారు యువత స్వయం కృషితో ఎదగాలని సూచించారు. సొంత వ్యాపారంతో ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ మునుగోడు సమన్వయ కర్త పబ్బు రాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్ పాల్గొన్నారు.

## శాంతి కమిటీ సమావేశం




**ప్రజాపక్షం/దేవరకొండ;** వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా గురువారం దేవరకొండ ఎంపిడివో కార్యాలయంలో పీస్ కమిటి మీటింగ్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ ఏఎస్పి మౌనిక హాజరై మాట్లాడుతూ ప్రతి పండుగను మత సామరస్యానికి ప్రతీకలని అలాంటి పండుగలను ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా సంతోషాలతో నిర్వహించుకోవాలని, ఒకరికొకరు పరస్పరం స్నేహ బంధంగా హిందూ, ముస్లీం పండుగలను నిర్వహించుకోవాలని ఆమె సూచించారు. వినాయక చవితి సందర్భంగా నవరాత్రుల విజయవంతానికి పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరు పాల్పడినా చర్యలుంటాయని తెలిపారు. ఈసమావేశంలో దేవరకొండ ఆర్డివో రమణారెడ్డి, తహశీల్దార్ మధుసూధన్‌రెడ్డి, ఎంపిడివో డానియల్, డిండి, దేవరకొండ సిఐలు బీసన్న, వెంకట్ రెడ్డి, పీస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామంలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంఎల్‌హెచ్‌పి సిహెచ్. యమునా ఆధ్వర్యంలో గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించి జలుబు, దగ్గు, జ్వరాలు ఉన్న వారికి ఉచితంగా మందులు పంపిణి చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షా కాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాల తెలిపారు. జర్వం, జలుబు, నీరసం, దగ్గు వంటి లక్ష్యణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఏఎన్ఎం రజియా, ఆశాలు సరిత, నజీమా, గ్రామస్థులు రామకృష్ణ, రమేష్, రహీం, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా పండుగలు

**ప్రజాపక్షం/వలిగొండ :** గణేష్ నవరాత్రులు శాంతియుతంగా జరిగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వలిగొండ సబ్ ఇన్స్పెక్టర్ యుగంధర్ గౌడ్ తెలిపారు. వలిగొండ పోలీస్ స్టేషన్‌లో గురువారం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల ప్రారంభ నేపథ్యంలో ముందస్తుగా ముస్లిం సోదరులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులతో, వివిధ రాజకీయ ప్రజాసంఘాల నాయకులతో శాంతి సమావేశాన్ని నిర్వహించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా పండుగలను నిర్వహించుకోవాలని సూచించారు.

# సాగర్‌లో దోమల స్వైరవిహారం

## నివారణ చర్యలు శూన్యం



**ప్రజాపక్షం/నందికొండ:** పగలు రాత్రి తేడా లేకుండా నందికొండ మునిసిపాలిటీలో దోమలు విజృంభిస్తున్నాయి. వర్షాకాలం ప్రారంభమై నెలలు గడుస్తున్నా కనీసం ఇంతవరకు ఫాగింగ్ చేద్దామన్న ఊసే లేదు. నివారణ చర్యలు చేపట్టాలన్న ధ్యాసే లేదు.దోమల నివారణకు నిత్యం ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నా ప్రయోజనం లేకుండా పోతుంది. స్థానికంగా ఉన్న మురికి కాలువలు, గుంతలు, నీటి నిల్వ కేంద్రాలు దోమల ఉత్పత్తికి నిలయాలుగా మారుతున్నాయి.దోమ కాటు ద్వారా వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వం మార్గదర్శకాలు నిర్ధేశిస్తున్నా అవి ఆచరణకు నోచుకోవడంలేదు. దోమ కుడితే వచ్చే వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అధికారులు పట్టించుకోవటం లేదు. దోమ కుడితే దద్దుర్లు వచ్చి ఒళ్లంతా దురదలు తగ్గడం లేదని, రాత్రి వేళల్లో కంటికి కునుకులేకుండా చేస్తున్నాయని రాత్రయితే చాలు దోమలు మరింత దాడి చేస్తున్నాయని పగలు, రాత్రి తేడాలేకుండా విజృంభిస్తున్నాయని దోమకాటుతో తరచూ తాము వ్యాధుల బారిన పడుతున్నామని సంబంధిత అధికారులు ఫాగింగ్ మిషన్ల ద్వారా దోమల మందు పొగ పెట్టాలని దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్, సింథటిక్ స్ప్రే, వంటి దోమల నివారణ మందులు పిచికారి చేయాలి కానీ ఇంతవరకు అవి కార్యరూపం దాల్చలేదు.ఈ విషయంలో స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఇండస్ట్రియల్ ఏరియాలో మహిళా అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/భువనగిరి :** మహిళా పోలీస్ ఆధ్వర్యంలో భువనగిరిలోని ఇండస్ట్రియల్ ఏరియాలోని టీ షర్ట్ కంపెనీలో మహిళా అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అర్జునయ్య మాట్లాడుతూ సమాజంలో ప్రస్తుతం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అండాలు, ఏఎస్ఐ రాములు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ చారి, రమేష్, మహిళా పోలీస్ కానిస్టేబుల్ సునీత, సిడిఈడబ్ల్యూ కౌన్సిలర్స్ సరిత, స్వర్ణలత, ప్రసన్న లక్ష్మి స్నేహలతలు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం వెలివేర్తి గ్రామానికి చెందిన గుండు మల్లేష్ ఆటో నడుపుతూ బతుకు బండిని సాగించేవాడు. ఈ మధ్యకాలంలో రోడ్డు ప్రమాదం వలన బాధపడుతు అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. నిరుపేద కుటుంబం అవడంతో విషయం తెలుసుకున్న ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి రూ.5000 అందజేశారు. కార్యక్రమంలో వెలువర్తి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/కోదాడరూరల్:** కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలోని షిర్డిసాయిబాబా దేవాలయంలో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాత కమదన యాదగిరి రావు, సరస్వతి దంపతులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ నల్లపాటి నర్సింహరావు, అర్చకులు సాయిశర్మ, కమదన సాయిశరణ్య, కమదన శ్రీనివాసరావు, రంగారావు, శరభయ్య, భక్తులు పాల్గొన్నారు.



## ఎటిసి, ఐటిఐలలో వాక్-ఇన్ అడ్మిషన్స్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ (ఎటిసి)ఐటిఐ లలో ప్రవేశాలు పొందెందుకు వాక్ ఇన్ అడ్మిషన్ ప్రకియ కొనసాగుతుందని ఆసక్తి గల వారు స్పాట్ అడ్మిషన్ ద్వారా తమకు నచ్చిన కోర్సులను చేరాలని జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి వై. శేఖర్ రెడ్డి కోరారు.ఎస్ఎస్‌సి పాసైన యువత కొరకు కొత్తగా 6 కోర్సులను ప్రవేశ పెట్టడము జరిగినదని నిరుద్యోగ యువతి, యువకులను గుర్తించి ఆసక్తి ,అర్హత కలిగిన వారు స్పాట్ అడ్మిషన్లు ద్వార కోర్సులలో చేర్పించాలన్నారు. ప్రస్తుతం ఉన్న పరిశ్రమలలో గల అడ్వాన్స్ టెక్నాలజీ ఆధారంగా ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి దేశీయంగా పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు, విదేశాలలో కూడా ఈ యొక్క టెక్నాలజీలో విరివిగా అవకాశాలు ఉన్నాయి అని తెలిపారు. 2025/26 విద్యా సంవత్సరమునకు గాను ఈనెల 28 వరకు ప్రభుత్వ ఐటిఐ(ఓల్డ్), ప్రభుత్వ ఐటిఐ(న్యూ), ప్రభుత్వ ఐటిఐ అనుముల, ప్రభుత్వ ఐటిఐ డిండి కళాశాలలో ప్రతి రోజు ఉదయము 12 గంటల లోపు పైన పేర్కొనిన ఐటిఐ లలో స్పాట్ అడ్మిషన్లు జరుగుచున్నవని అర్హత కలిగిన అభ్యర్థులు ఎస్ఎస్‌సి,టిసి,కుల దృవీకరణ, బోనఫైడ్ స్టడీ 1 నుండి 10 తరగతుల వరకు తెలంగాణలో చదివి ఉంటే వారిని స్థానిక అభ్యర్థులుగా పరిగణిస్తారు.ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉన్నత పాఠశాలను సందర్శించిన అధికారులు

**ప్రజాపక్షం/ఉండవెల్లి:** ప్రభుత్వం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నెలలో రెండుసార్లు ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అక్కడి సమస్యలు వెలికితీయాలి. మధ్యాహ్న భోజనాలు నాణ్యత ప్రమాణాలు వంటి పరిశీలన చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఉండవెల్లి మండలంలోని గురువారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల అభివృద్ధి అధికారి తిరుపతన్న సందర్శించారు. మీడియాను అనుమతి లేదని ఎంపీడీవో ఆదేశం జారీ చేయడంతో ప్రజాపక్షం విలేకరి వెనక్కి వెళ్లిపోయారు. మీడియా రాకూడదని ఫోటోలు పెట్టుతాము న్యూస్ కవర్ చేయండి అని చెప్పడం జరిగింది. అధికారుల ఆదేశాల మేరకు అధికారుల మధ్యాహ్న భోజనం రుచికరమైన వంటలు, విద్యాభ్యాసన తదితర అంశాలు పరిశీలించినట్లు మండల అభివృద్ధి అధికారి తిరుపతి తెలిపారు. ఉన్నత అధికారులు స్పందించి




పేద విద్యార్థుల చదువులు నాణ్యత ప్రమాణాలు దృష్టిలో పెట్టుకుని మీడియాకు అవకాశం కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. పరిశీలన పర్యవేక్షణలో మండల విద్యాధికారి రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమలత, , ఉపాధ్యాయులు పంచాయితీ కార్యదర్శి , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల చేత జాతీయ సేవా పథక కార్యక్రమం

**ప్రజాపక్షం/నందికొండ:** స్థానిక జ్యోతిబాపూలే మహాత్మ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ రవికుమార్ గురువారం విద్యార్థుల చేత జాతీయ సేవా పథక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తూనే, మరోవైపు సంఘసేవకు సమాయాత్త పరచేదే జాతీయ సేవా పథకమని సామాజిక కార్యక్రమాలపై యువతకు తర్ఫీదునివ్వడమే గాక, వారి సేవలను వినియోగించుకోవడం జాతీయ సేవా పథకంలో కనిపిస్తుందని సమాజ సేవ పట్ల ఆసక్తి చూపే విద్యార్థులు జట్లుగా పనిచేస్తూ ఐక్యతా భావాన్ని పంచుకుంటారని సమాజంలో విద్యార్థి తన స్థానా న్ని, గమ్యాన్ని నిర్ణయించు కొనేలా చేయడం ఇందులోని ప్రధాన అంశమని అన్నారు.విద్యార్థులు చిత్తశుద్ధితో, క్రమశిక్షణతో సామాజిక సేవలో పాల్గొనేలా చేయడమే జాతీయ సేవా పథకం ప్రధాన ధ్వేయమని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.






## రైతుల పడిగాపులు

**ప్రజాపక్షం/వేములపల్లి :** మండలంలో యూరియా కొరత లేకుండా చూడాలని సిపిఎం మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లడుతూ నాటు వేసి నెలరోజులు దాటుతున్న యూరియా వేయక పోవడంతో వరి పైర్లు దెబ్బ తింటున్నాయన్నారు. యూరియా కోసం రోజుల తరబడి ప్రాథమిక సహకార సంఘాల వద్ద రైతులు పడికాపులు కాయాల్సి వస్తుందన్నారు. మండలంలో సాగు విస్తీర్ణన్నీ బట్టి అన్ని సహకార సంఘాలకు, ఫర్టిలైజర్ షాపులకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రేమిడాల బిక్షం,వల్లమల్ల ఎల్లయ్య,బ్రహ్మచారి,బొమ్మగాని సీనయ్య, పాలకూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం వల్లనే తెలంగాణలో యూరియా కొరత

**ప్రజాపక్షం/నల్లగొండ(శాలిగౌరారం):** తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఇవ్వకుండా కుట్ర చేస్తూ కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా చేసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంన్ని ఇబ్బందులకు గురి చేయడమే కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్ తెలిపారు.గురువారం ఆయన శాలిగౌరారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం నుంచి గెలిచిన బిజెపి పార్టీ ఎంపీలు,ఇద్దరు కేంద్ర మంత్రులు,ఎమ్మెల్యేలు ఉన్న తెలంగాణ రైతులు యూరియా కోసం హరిగోసలు పడుతుంటే మీ కండ్లకు కనబడడం లేదా అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఆవరణంలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ధర్నా,ఆందోళన చేస్తేనే 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను తక్షణమే సరఫరా చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. వెంటనే తెలంగాణకు యూరియా కొరత లేకుండా కేంద్ర ప్రభుత్వం చూడాలని డిమాండ్ చేశారు.

## ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్



**ప్రజాపక్షం/గుండాల;** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నేటి వరకు నేరవేర్చకుండా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని ఆలేరు మాజీ ఎంఎల్‌ఏ బూడిద బిక్షమయ్యగౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో స్థానికంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా రాష్ట్రంలో అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సిఎం రేవంత్‌రెడ్డి నేటికి హామీలను నెరవేర్చలేదని అన్నారు. అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి సగం మంది రైతులకు మాత్రమే చేసి చేతులు దులుపుకొని సంబురాలు చేసుకున్నారని ఎద్దేవా చేశారు. మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ కొమురయ్య, ఉప్పలయ్య, బాల్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలను పరామర్శ

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామానికి చెందిన బొంగు రాములు, చెరుపల్లి నర్సయ్య, తుర్కలషాపురం గ్రామానికి చెందిన పురుగుల కొమురయ్యలు ఇటీవల మరణించడంతో గురువారం ఆలేరు మాజీ ఎంఎల్‌ఏ బూడిద బిక్షమయ్యగౌడ్ వారి కుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈకార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, బాల్‌రెడ్డి, శ్రీను, శ్రీశైలం, చెన్నప్పరెడ్డి, గిరి, మాజీ సర్పంచ్ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రభుత్వ విద్య బలోపేతం

**-వసతుల కల్పనకు రూ. 497 కోట్లు**
**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





**ప్రజాపక్షం/ నేలకొండపల్లి :** ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేసి పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు చేయూతనందిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండలంలో పర్యటించారు. బోదులబండ ఉన్నత పాఠశాలలో పిఎస్ఆర్ ట్రస్టు ద్వారా సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యపై ప్రత్యేక దృష్టిసారించినట్లు ఆయన తెలిపారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనకు పాలేరు నియోజక వర్గ పరిధిలో రూ. 497 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికితీయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం కల్పించాలన్నారు. నియోజక వర్గ వ్యాప్తంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే బాలికలకు 500సైకిళ్లు పంపిణీ చేస్తున్నామన్నారు. అనంతరం గువ్వల గూడెం గ్రామం నుంచి బాలసముద్రమం రోడ్డుకు శంకుస్థాపన చేశారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో పశు వైద్యశాలకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు. బైరవునిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ మండల నాయకుడు కుంచం బిక్షం కుమార్తె వివాహం ఇటీవల జరిగగా నూతన వధూవరులను మంత్రి ఆశీర్వదించారు. బుద్దారం, రాయగూడెం గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణానికి, అప్పలనర్సింహాపురంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎం. ఉపేందర్, నారాయణ, కొమ్మినేని విజయ్‌బాబు, జెర్రిపోతుల సత్యనారాయణ, మామిడి వెంకన్న, ఈ. శ్రీనివాసరెడ్డి, మరికంటి రమేష్, బండి సైదులు, గోపి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని కలిసిన ఖమ్మం ఎంపి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి గురువారం కలిశారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపిలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, సురేష్ షెట్కర్‌తో కలిసి ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి కేంద్ర మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి కృషి సించాయ్ యోజన (పిఎంకెఎస్‌వై) క్రింద అన్ని జిల్లాలకు ప్రాజెక్టులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నీటిపారుదల సంరక్షణ చర్యలు చేపట్టాలని, స్థిరమైన గ్రామీణాభివృద్ధికి సహకారం అందించాలని కోరారు.

# సాయి మందిరంలో ఘనంగా కుంకుమ పూజలు



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో ఉన్న షిరిడి సాయి మందిరం సాయి నగర్ నందు శ్రావణమాసం సందర్భంగా కుంకుమ పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి పెద్ద ఎత్తున మహిళలు సాయి మందిరం వద్దకు చేరుకొని గౌరీదేవిని పూజించారు. ఈ పూజా కార్యక్రమానికి సాయి మందిరం ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఈ పూజా కార్యక్రమం ఎంతో కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు మహిళలు పాల్గొన్నారు.

# పత్తి రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



**ప్రజాపక్షం/ బోనకల్ :** ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితుల్లో నేపథ్యంలో పత్తి రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.విజయచంద్ర సూచించారు. గురువారం బోనకల్‌లోని రైతు వేదికలో ఎల్‌డిసి, కెవైఆర్‌డి సంయుక్త ఆధ్వర్యంలో పత్తి రైతులకు గులాబీ పురుగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎడిఎ విజయచంద్ర మాట్లాడుతూ ఈ సమయంలో గులాబీ రంగు పురుగు వచ్చే అవకాశం ఉందని, రైతులు విత్తిన 45రోజుల నుండి గులాబీ రంగు పురుగుఉనికిని గమనించాలని, అనంతరం లింగాకర్షణ బుట్టలు అమర్చి వరుసగా మూడురోజులు బుట్టలతో ఎనిమిది తల్లి రెక్క పురుగులు పడటం గమనించిన వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. గడ్డిపూలు ఎప్పటికప్పుడు తొలగించాలని, ఉదయం 10గంటల లోపు మందులు పిచికారీ చేయాలని తెలిపారు. కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుచరిత మాట్లాడుతూ పత్తి పంట జనవరి తర్వాత ఎట్టి పరిస్థితుల్లోను చేనులో ఉంచకూడదని సూచించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పసునూరి వినయ్‌కుమార్, శాస్త్రవేత్తలు డాక్టర్ పావని, డాక్టర్ ఫణిశ్రీ, సరస్వతీ, వ్యవసాయ విస్తరణాధికారులు బంధం రజిత, పండుగ అనూష, మరీదు త్రివేణి, షేక్.హుస్సేన్, గోగుల హరికృష్ణ, నాగినేని నాగసాయి, రైతులు పాల్గొన్నారు.

# గణేష్ మంటపాలకు అనుమతి తప్పనిసరి



**ప్రజాపక్షం/మధిర :** మధిర, బోనకల్, ఎర్రుపాలెం మండలాల్లోని గ్రామాల్లో గణేష్ మండపాలు ఏర్పాటు చేసే ప్రతిఒక్కరూ ముందుగానే పోలీస్‌శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని మధిర రూరల్ సిఐ డి.మధు స్పష్టం చేశారు. మండపం ఏర్పాటు చేసే స్థలదాత అంగీకార పత్రం, విద్యుత్‌శాఖ అనుమతి పత్రాలు తప్పనిసరిగా పోలీస్‌శాఖకు సమర్పించాలన్నారు. వినాయక మండపాల వద్ద డిజె సౌండ్‌కు అనుమతి లేదని స్పష్టం చేశారు. ప్రజలంతా నియమ నిబంధనలను గౌరవిస్తూ పోలీస్‌శాఖను సంప్రదించి మాత్రమే మండపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని సిఐ హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** మధిర మండలం దేశినేనిపాలెం గ్రామంలో లబ్ధిదారుని ఆవుల ఝాన్సీ కిరణ్‌కుమార్‌కు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ ఇంటి నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో భట్టివిక్రమార్క మధిర నియోజకవర్గంలో చేపట్టిన ఫీపుల్స్ మార్చ్‌లో స్థానిక ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారం, ఇచ్చిన హామీల మేరకు అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేయటం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయించిన డిప్యూటీ సిఎం భట్టికి ఆయనతో పాటు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల బిసిసెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, మండల నాయకులు బిట్రా ఉందద్దయ్యా, ఆవుల శ్రీనివాసరావు, ఆవుల రవి, సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగిట్లో గోదా‘వర్రీ’..!

**-భయాందోళనలో ముంపు ప్రాంత వాసులు**
**-పెరుగుతూ సాయంత్రానికి నిలకడ**



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** అమ్మో ఆగస్టు అనే విధంగా గోదావర్రీ వరద ఉంది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎగువ ప్రాంతాల్లో భారీగా వరద నీరు గోదావరిలోకి వచ్చి చేరడంతో బుధవారం నుండి మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి దాటి రెండో ప్రమాద హెచ్చరిక దాటి పెరుగుతూ గురువారం సాయంత్రానికి 51.90అడుగులకు చేరి నిలకడగా ఉంది. మండలంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అధికారులు, స్థానిక పలు పార్టీల నాయకులు అప్రమత్తతతో వ్యవహరించి మండల కేంద్రంలోని లోతట్టు ప్రాంతాలలోని ఒక కుటుంబాన్ని పునరావాస కేంద్రానికి తరలించారు. తహసీల్దార్ కేఆర్‌కే ప్రసాద్, ఎంపీడీవో జములారెడ్డి, ఎస్ఐ మేడ ప్రసాద్, ఎంపీవో బాలయ్యలు, స్థానిక నాయకులు మండల వ్యాప్తంగా ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. కాగా బూర్గంపాడు గ్రామ పంచాయితీ పరిధిలోని ఒక కుటుంబాన్ని మాత్రమే పునరావాస కేంద్రానికి తరలించారు. వీరిని తరలించేందుకు స్థానిక గ్రామ పంచాయితీ ఈవో బర్ల ప్రభాకర్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు సహకరించారు. కాగా గత అనుభావాన్ని దృష్టిలో పెట్టుకొని, మండలంలోని బూర్గంపాడు, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, సారపాక, ఇరవెండీ, మోతె గ్రామాలలోని లోతట్టు ప్రాంత వాసులు పెరుగుతున్న గోదావరి వరదతో ఇల్లులు ఖాళీ చేసి సామాగ్రితో పునరావాసలకు తరలివెళ్లేందుకు సిద్ధంగా ఉండటంతో సాయంత్రం నిలకడగా ఉందని తెలియడంతో స్వల్పంగా తగ్గతూ రావడంతో అధికారులు, లోతట్టు ప్రాంతాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

**రహదారులపై చేరిన వరద నీరు...**

మండలంలోని బూర్గంపాడు, సారపాక, రెడ్డిపాలెం గ్రామా మధ్య ఉన్న రహదారిపై గురువారం ఉదయం వరద చేరుకోవడంతో పాల్వంచ డిఎస్ఐ సతీష్, సిఐ నాగరాజు, ఎస్ఐ మేడ ప్రసాద్ పోలీస్ సిబ్బందితో ఆయా ప్రాంతాలలో బారీ కేట్లు ఏర్పాటు చేసి రాకపోకలను నిలిపివేశారు. దీంతో బూర్గంపాడు నుండి భద్రాచలం వెళ్లే ప్రజలు, ప్రయాణికులు, మోరంపల్లిబంజర్ మీదుగా లక్ష్మీపురం, మణుగూరు క్రాస్ రోడ్డు, సారపాక నుండి భద్రాచలంకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది, సారపాక అశ్వాపురం వెళ్లే రహదారి ఇరవెండి నుండి వెళ్లే రహదారి మధ్యలో వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలు నిలిపివేశారు. బూర్గంపాడు నుండి నాగినేనిప్రోలురెడ్డిపాలెం మధ్య పులితేరు దగ్గర మధ్యాహ్నం తరువాత రహదారిపైకి వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలు నిలిపివేశారు.

**నీట మునిగిన పంట పొలాలు...**

గోదావరి ముంపుకు జూలై మాసం భావించిన రైతులు, జూలూ వెళ్ళిపోయిన తర్వాత ఆగస్టు నుండి నిదానంగా వరద రాదు అనుకున్న రైతులు పంటలు వేశారు. ఆగస్టులో కూడా గోదావరి ఎగువ రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలకు గోదావరి ఉరుకులు పెడుతూ రైతుల పంట పొలాలు నీట ముంచాయి.

# విద్యార్థులు చదువుల్లో రాణించాలి



**ప్రజాపక్షం/మధిర:** విద్యార్థులంతా మొబైల్ ఫోన్‌కు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదువుల్లో రాణించాలని మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్ పేర్కొన్నారు. గురువారం మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని మౌలిక వసతులను, విద్యార్థుల హాజరు శాతాన్ని, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీపై అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నభోజన పథకం అమలు తీరును ప్రత్యేకంగా పరిశీలించారు. స్వయంగా ఆహారాన్ని భుజించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పదవ తరగతి విద్యార్థులు చక్కగా చదివి పరీక్షల్లో మంచిమార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని, మెరుగైన ఫలితాల సాధన కోసం ఉపాధ్యాయులంతా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ బోనాలు...



**ప్రజాపక్షం/డిండి;** డిండి గ్రామంలో గురువారం పోచమ్మ (పోచవ్వ) బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని బొడ్రాయి, కోట మైసమ్మ వద్ద భక్తులు నైవేద్యం సమర్పించి అనంతరం ఆడపడుచుకు భక్తి శ్రద్ధతో నూతన వస్త్రాలను ధరించి బోనం ఎత్తి సంతోషాలతో పోచవ్వ వద్దకు చేరుకొని బోనం సమర్పించారు. తమ పిల్లాపాలలను చల్లగా చూడాలని, పాడి పంటలను, వ్యాపార అభివృద్ధికి తోడవ్వాలని పోచమ్మ అమ్మవారిని వేడుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈబోనాల కార్యక్రమంలో గ్రామపెద్దలు, గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# పిల్లల కోసం ప్రత్యేక ఆధార్ డ్రైవ్

**ప్రజాపక్షం/పెనుబల్లి:** పిల్లల కొత్త ఆధార్ తో పాటు అప్డేట్ కోసం ప్రత్యేక డ్రైవ్ ను ఏర్పాటు చేశారు. పెనుబల్లి మండల కేంద్రంలో మండల విద్య శాఖ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పిల్లల కోసం ప్రత్యేకంగా ఆధార్ నమోదు ఆధార్ అప్డేట్ సెంటర్ ను గురువారం ప్రారంభించారు. మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు తమ పిల్లల ఆధార్ నమోదు చేసుకోవాలని ఈ సేవను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ సత్యనారాయణ కోరారు.